ప్రజాశక్తి

శుక్రవారం 9 జూన్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సబ్ రిజిస్ట్రార్‌లా మజాకా !

బదిలీ ఆర్డర్లపై పలువురు కోర్టుకు..

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలంటేనే ప్రభుత్వ గల్లా పెట్టి నింపే సంస్థలన్నది తెలిసిందే. ఆహార సరుకుల గొడౌన్‌కు ఫ్రంట్ డోర్‌లు గట్టిగా ఉన్నా బ్యాక్ డోర్ నుంచి పందికొక్కులు జొరబడి సరుకులను ఖాళీ చేయడం ఎంతటి నిజమో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యల విషయంలో కొద్ది మంది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులూ అంతే అన్న విషయమూ విదితమే. పెక్కు మంది 'దొడ్డిదారుల్లో' దిగమింగేందుకు తిష్టవేస్తారన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)కి పట్టుబడిన కొంతమంది బదిలీల్లో వేరే చోటుకు వెళ్లిపోయి కూడా రాజకీయ పలుకుబడితో మళ్లీ ఆ సీట్లలోకి వచ్చి కూర్చొనడం తాజాగా జరిగిన సబ్ రిజిస్ట్రార్‌ల బదిలీల్లో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. నగర శివారు మండలానికి చెందిన ఓ సబ్ రిజిస్ట్రార్ తన బదిలీని సవాల్ చేస్తూ కోర్టునాశ్రయించడానికి తాజాగా సిద్ధమవుతున్నారు. ఇంకొంతమంది అధికారులు సైతం కోర్టుకెళ్లి తమ బదిలీలను నిలుపుదల చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

విశాఖ నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

ఆర్డర్ల నిలిపివేతకు తీవ్రయత్నాలు

విశాఖపట్నం రీజియన్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో బదిలీలను ఒకసారి చూస్తే ఏ కార్యాలయం నుంచి ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లారో అదే కార్యాలయానికి మరలా సదరు అధికారులొచ్చి కూర్చొనడం విశేషం. దీంతో ఉత్తర్వులేమిటి ? ఇలా మారిపోయాయంటూ విస్తుపోవడం సిబ్బంది వంతైంది. నగరంలోని జగదాంబ ప్రాంతంలోని సూపర్‌బజార్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం తెచ్చిపెట్టేదన్నది తెలిసిందే. 2021 మార్చిలో రూ.132 కోట్లు, 2022 మార్చికి రూ.203 కోట్లు, 2023 మార్చికి రూ.199.52 కోట్ల ఆదాయంతో ఈ కార్యాలయం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను ఉన్నతాధికారులు మారుస్తూ కొద్ది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. జాయింట్ మిగతా 2లో..

సమావేశంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ హరివెంకట కుమారి, స్థాయీ సంఘం సభ్యులు

జివిఎంసి స్థాయీ సంఘం సమావేశంలో..

అన్ని అంశాలూ ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. అజెండాలో 22 అంశాలు, 2 టేబుల్ అంశాలు పొందుపరచగా అన్ని అంశాలూ ఆమోదం పొందాయి. ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి జి-20 సదస్సుకు, చందనోత్సవానికి అదనంగా తాత్కాలిక పారిశుధ్య పనులకు సిబ్బంది ఏర్పాటు, 30 రోజులలో డోర్ టు డోర్ చెత్త వాహనం ఏర్పాటు, పారిశుధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, సురక్ష భీమా యోజన పథకాల కింద ప్రీమియం చెల్లింపునకు, విలీన పంచాయతీలోని సిబ్బంది కొనసాగింపు, 30 రోజులకు తాత్కాలికంగా పందుల నిర్మూలనకు కావలిసిన సిబ్బంది, వాహనం ఏర్పాటు, పొరుగు సేవలకు సేవా రుసుం చెల్లింపునకు సుమారు రూ.114.50 లక్షలకు ఆమోదం లభించింది. ఐటి విభాగపు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహణకు రూ.8 లక్షలు, ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి 17, 18, 19 అంశాలపై షరతులతో కూడిన అనుమతులకు అంగీకరించారు. రెవెన్యూ విభాగానికి చెందినా లీజుల పొడిగింపును ఆమోదించారు. ఈ సమావేశంలో మిగతా 2లో..

ఘనంగా గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ ప్రారంభం

వార్త 8లో..

కొనసాగుతున్న రైళ్ల రద్దు

వార్త 3లో..

19 నుంచి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె

వార్త 4లో..

కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పిస్తున్న రైల్వే అధికారులు, స్కాట్స్ అండ్ గైడ్స్ వింగ్ సభ్యులు

రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఒడిశాలోని బాలాసోర్ సమీపాన జరిగిన రైలు ప్రమాదంలో మృతిచెందిన వారికి వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతి మార్గదర్శకత్వంలో డివిజన్‌కు చెందిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వింగ్ సభ్యులు గురువారం సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనుప్ సత్పతి మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కార్యక్రమంలో ఎడిఆర్ఎంలు సుధీర్ కుమార్ గుప్తా, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించండి

గంగవరం పోర్టు కార్మికులకు న్యాయం చేయండి
విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గంగవరం పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా ప్రతినిధులు, గంగవరం పోర్టు కార్మికులు, కార్మిక సంఘాలు, పోర్టు యాజమాన్యంతో ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, చర్చలు విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్మికులు, కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై పోర్టు యాజమాన్య ప్రతినిధుల నుంచి వివరణ తీసుకున్నారు. కార్మికుల సమస్యలపై యాజమాన్య ప్రతినిధులు ఇచ్చిన వివరణ ప్రకారం కార్మికులు అందరూ శాశ్వత ఉద్యోగులేనని, గంగవరం పోర్టు లిమిటెడ్, గంగవరం పోర్ట్ సర్వీసెస్ ఉద్యోగులను ఒకే

మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

విధంగా పరిగణిస్తామని తెలిపారు. కార్మికులకు అందిస్తున్న ప్రత్యేక అలవెన్స్‌ను రెట్టింపు చేయాలని, కార్మికుల విద్యార్హతలను పరిగణనలోనికి తీసుకొని సాంకేతిక విద్యార్హతలుగల కార్మికులకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

సబ్ రిజిస్ట్రార్‌లా మజాకా !

రిజిస్ట్రార్ 2గా శ్రీనివాసులు, జాయింట్ రిజిస్ట్రార్-1గా మరొకరిని ఇక్కడ నియమించారు. దీంట్లో ఒక అధికారి ఫోన్‌కు బయట వ్యక్తులు 'ఫోన్ పే'లో డబ్బులు గుమ్మరించడం అవినీతి నిరోధక శాఖ అధికారులు గుర్తించారు. తనిఖీల అనంతరం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. దీంతో వీరిని ఇక్కడ నుంచి డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. రాజాం, పొందూరులో పనిచేస్తున్న ఇద్దరిని ఇక్కడ నియమించారు. తాజాగా ప్రభుత్వం చేసిన బదిలీల్లో మరలా వీరిద్దరూ వచ్చి నగరంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధుల్లో చేరడంతో అంతా అవాక్కయ్యారు. పొందూరు నుంచి ఇలా సూపర్ బజార్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శ్రీనివాసులు విచ్చేశారు. ఆయనొక్కడికే ఇలా పెద్దపీట వేయడం వెనుక శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ అధికార పార్టీ నేత హస్తం ఉందన్న చర్చ విశాఖ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతోంది.

సమస్యల పరిష్కారానికి సహకరించండి

నిర్వహించి వారికి అదనంగా రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని పోర్టు యాజమాన్యానికి కలెక్టర్ తెలిపారు. తొలగించిన కార్మికులను వారి నుంచి వివరణ తీసుకొని తిరిగి నియామకం చేయాలన్నారు. బేసిక్ పే పెంపు అంశం ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని, ఈ విషయమై ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపారు. కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించేందుకు ఇఎస్ఐ ఆసుపత్రుల్లోనే కాకుండా, ఇతర ఆసుపత్రుల్లో కూడా చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా పోర్టు యాజమాన్యానికి సూచించారు. పోర్టు యాజమాన్యం సామాజిక బాధ్యతగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం వచ్చే గ్రాట్యుటీని వీలైనంత ఎక్కువ అందించేందుకుగల అవకాశాలను పరిశీలించాలన్నారు. కార్మిక సంఘం భవనాన్ని పోర్టు ఆవరణ బయట నిర్మించుకునేందుకు నిధులు అందజేస్తామన్నారు. కార్మికులకు రుణాల మంజూరు విషయమై బ్యాంకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. పోర్టు యాజమాన్యం కార్మిక సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలపై తీసుకున్న చర్యలను వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. కార్మికులకు సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయవచ్చునన్నారు. కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, నొల్లి తాతారావు, మాత అప్పారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిజి.రావు, సీనియర్ అడ్వైజర్ సాంబశివరావు, సిఐఐ బిజి.గాంధీ, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, జనరల్ మేనేజర్ డివిసి సిహెచ్.గణపతి, లేబర్ డిప్యూటీ కమిషనర్ సునీత, డిసిపి ఆనందరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అన్ని అంశాలూ ఆమోదం

స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, డిసి (రెవెన్యూ) ఫణిరాం, సిఎంఒహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, కనక మహాలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, ఆర్‌జివి.కృష్ణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా పోలీసు బదిలీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రానున్న సంవత్సరం సాధారణ ఎన్నికలతో పాటు మరిన్ని సవాళ్లతో కూడుకొని ఉండడంతో స్వయంగా నగర పోలీసు కమిషనర్ త్రివిక్రమ వర్మనే కానిస్టేబుళ్ల సర్వీస్, వయసు, వీలైనంత వరకూ వారు కోరుకున్న మొదటి ఐదు ప్రాధాన్యతలనూ పరిగణలోకి తీసుకొని వారికి స్థాన చలనం చేసినట్లు తెలుస్తోంది. నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ బదిలీలలో భాగంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేస్తుకున్న కానిస్టేబుళ్ల బదిలీలను గురువారం నిర్వహించారు. నగర వ్యాప్తంగా ఉన్న ఐదు సబ్ డివిజన్లలోని 679 మంది కానిస్టేబుళ్ల బదిలీలు జరిగాయి. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియను నిర్వహించారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధి జివిఎంసి 18వ వార్డు అప్పుఘర్‌లో ఉన్న జివిఎంసి కళ్యాణ మండపంలో ఆ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పుక్కళ్ళ ధనలక్ష్మి శంకర్ ఆధ్వర్యంలోనూ, 20వ వార్డు కార్పొరేటర్ ముమ్మల లక్ష్మి ఆధ్వర్యంలోనూ గురువారం నిర్వహించిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు.

ఐఎంయు, సిఇఎంఎస్‌లను సందర్శించిన అంగముత్తు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సబ్బవరంలోని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయు) క్యాంపస్‌తో పాటు విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్ బిల్డింగ్ (సిఇఎంఎస్)ను విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు గురువారం సందర్శించారు. అక్కడి విద్యార్థులతో సమావేశమయ్యారు. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని సంస్థలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఐఎంయు, సెమ్స్ సిలబస్‌ను అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోలార్ పవర్‌లో ఎంఒయులు కుదుర్చుకోవాలని, పోర్టు మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. పోర్టు, డిసిబిలో ఉన్న ఇంటర్న్‌షిప్ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐఎంయులో విద్యార్థులు ఉండేందుకు హాస్టల్ సౌకర్యాలను మెరుగుపరచాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అవసరమైన బుక్స్, జర్నల్స్‌తో కూడిన లైబ్రరీ ఏర్పాటుకు విపిఎ సహకరిస్తుందని తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న అంగముత్తు

కొనసాగుతున్న రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఖరగ్‌పూర్ డివిజన్‌లోని ఖరగ్‌పూర్-భద్రక్ సెక్షన్‌లోని బహనాగా బజార్ స్టేషన్‌లో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా రైలు నియంత్రణ కొనసాగుతున్నట్లు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 8 గురువారం బయలుదేరాల్సిన 22603 ఖరగ్‌పూర్-విల్లుపురం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22851 సంత్రాగాచ్చి-మంగుళూరు వివేక్ ఎక్స్‌ప్రెస్, 22874 విశాఖపట్నం-దిఘా వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12842 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - షాలిమార్ కోరమండల్ ఎక్స్‌ప్రెస్, 22888 ఎస్ఎంవిటి బెంగళూరు - హౌరా హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. జూన్ 9 శుక్రవారం 22873 దిఘా-విశాఖపట్నం వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22817 హౌరా-మైసూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22807 సంత్రాగాచ్చి- ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, 22605 పురులియా - విల్లుపురం బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, జూన్ 11 ఆదివారం 22818 మైసూర్ - హౌరా ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రయాణికులు సహకరించాలని కోరారు.

సీనియర్ జర్నలిస్టు కొండలరావుకు సతీవియోగం

ప్రజాశక్తి - సీతమ్మధార : సీనియర్ జర్నలిస్ట్, ప్రజాశక్తి విశాఖ కలెక్టరేట్ విలేకరి ఆడారి కొండలరావు సతీమణి గిరిబాల బుధవారం రాత్రి కన్నుమూశారు. కొద్ది కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందారు. ఆబిద్ నగర్ పార్కు సమీపాన వారు నివసిస్తున్న అపార్టుమెంట్ వద్ద గిరిబాల పార్థివ దేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, నాయకులు సుబ్బారావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు, గ్రేటర్ విశాఖ బ్యూరో మధు, ఎడివిటి ఇన్‌ఛార్జి రాజేష్ రెడ్డి, సిబ్బంది హరిబాబు, రాజేష్, శ్రీను, భాగ్యరాజ్, రాజ్ కుమార్, జర్నలిస్టుల సంఘం నాయకులు గంట్ల శ్రీనుబాబు, పలువురు పాత్రికేయ సిబ్బంది సందర్శించి నివాళ్లర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంతిమయాత్ర నిర్వహించారు. ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, సిజిఎం అచ్యుతరావు, విశాఖ ఎడిషన్ పూర్వ మేనేజర్ ఎస్.సుధాకర్ వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

గిరిబాల పార్థివదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న లోకనాథం, కుమార్ తదితరులు, ఇన్‌సెట్‌లో గిరిబాల (ఫైల్‌ఫోటో)

IN THE HONOURABLE COURT OF THE FAMILY JUDGE AT VISAKHAPATNAM
F.C.O.P. 1614 / 2021

Between:
(K) Ch.Jyothi . . . Petitioner
And:
Ch.Srinivas . . . Respondent

NOTICE

RESPONDENT:
Chintada Srinivas,
S/o. Satyanarayana
D.No. 58-23-16/3, Reddy Veedhi,
Gopalapatnam, Visakhapatnam.

పై నెంబరు కేసును విడాకులు నిమిత్తం దాఖలు చెయ్యగా సదరు కేసునందు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే:11-7-23** దీకి వాయిదా అయివున్నది. కావున **తే:11-7-2023దీన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

(By Court Order)
G.T.V.MALLESWARA RAO
Advocate, # 20-1-91/B,
2nd Floor, Durgalamma Temple,
Poorna Market,
Visakhapatnam-530001
Visakhapatnam Cell : 9440110819
Dt. 08-06-23

IN THE HONOURABLE COURT OF THE XIth ADDL. DIST JUDGE AT VISAKHAPATNAM
O.S. 283 / 2021

Between:
P.V.Vara Prasad . . . Plaintiff
And:
P.Pydithalli & Others . . . Defendants

NOTICE

D-6: Thata Nayak,
D.No. 49-6-9/1, Srinagar,
Visakhapatnam.
D-9: Sindhu Flexy Shop -Rest do-

పై నెంబరు దావాను Petition నిమిత్తం దాఖలు చెయ్యగా యిందు ప్రతివాదులు అయిన మీకు దావా నోటీసులు ఎన్నిసార్లు పంపించిననూ మీకు చేరని కారణంగా యీ పేపరు ప్రకటన ద్వారా మీ హాజరు నిమిత్తం **తే:14-6-23దీని** వాయిదా అయివున్నది. కావున **తే: 14-6-23దీన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెల్పగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్షమందు తీర్మాణించడమగును.

(By Court Order)
G.T.V.MALLESWARA RAO
Advocate, # 20-1-91/B,
2nd Floor, Durgalamma Temple,
Poorna Market,
Visakhapatnam-530001
Visakhapatnam Cell : 9440110819
Dt. 08-06-23

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE
O.S. 220 of 2020 &
I.A. 208/2020 in O.s. 220 of 2020

Between :
Padala Seshu ... Plaintiff / Petitioner
And:
Padala Apparao
...Defendant / Respondent

To,
Padala Apparao,
S/o. Peda Venkata Ramana,
Residing at D.No. 6-3-6,
S.K.Colony, Velpula Veedhi,
Anakapalle Mandal,
Visakhapatnam District.

SUIT SUMMONS / I.A. NOTICE

The Plaintiff / Petitioner has filed the above suit for recovery of amount of Rs. 3,43,600/- with subsequent interest due under a promissory note and the petitioner / plaintiff an I.A. 208/2020 for attachment of the schedule property belongs to respondent / defendant, the above suit and I.A. stands posted to **Dt. 20-06-2023** for your appearane, Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court, and if you fail to appear on or before **10-30 A.M. on Dt. 20-06-2023** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM
S.KUMAR RATNAM
Advocates
Anakapalle
Anakapalle Cell :9440025466
Dt. 8-6-2023 9246633373

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 131/2022 in E.P. 58/2005 in O.S. 39 / 1998

బిట్వీన్:
సరిసా నూకేశ్వరరావు
. . . పిటీషనర్ / D.Hr / ప్లెయింటిఫ్
అండ్:
సబ్బి సుధ
... రెస్పాండెంట్/J.D.R/ డిఫెండెంట్
టు:
సబ్బి సుధ, భర్త మహేశ్వరరావు,
హిందూ, వయసు 62 సం॥లు
వ్యాపారం, C/o. బల్లిన రామారావు,
రాజ్‌కమల్ ఫీడ్స్ ఫ్యాక్టరీసైడ్,
కొత్తూరు నర్సింగరావుపేట, అనకాపల్లి.

పై నెంబరు ఇ.ఎ.లో కోర్టు వారు పంపిన నోటీసు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **14-06-2023** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరుపు లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు ఇ.ఎ. తీర్మానించబడును.

వడ్డాది వెంకట్రావు
అడ్వకేట్, అనకాపల్లి.

మహారాజశ్రీ విశాఖపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No. 13 / 2023

బిట్వీన్:
1. చలసాని శేషారత్నం
2. నగుమోటు శ్రీనివాసరావు
3. నగుమోటు శ్రీకాంత్ . . . పిటీషనర్స్
మరియు:
నిల్ . . . రెస్పాండెంటు

జనరల్ నోటీసు

యిందుమూలంగా యావన్మందికి తెలియ పర్చేది ఏమనగా పై నెంబరు పిటీషన్‌ను ఇందలి పిటీషనర్లు తమకు రావలసినటు వంటి రూ. 32,32,041/-(అక్షరములు ముప్పై రెండు లక్షల ముప్పై రెండు వేల నలభై ఒక్క రూపాయలు) వారికి రావలసినటువంటి PPF అకౌంటు నందు గల అకౌంటులో గాజువాక పోస్ట్‌ఆఫీస్ అకౌంట్ నందు గల లేటు నగుమోటు వెంకట కృష్ణారావు గారు తాలూకా మొత్తములకు మరియు వడ్డీ కలుపుకొని పై కోర్టు వారి ద్వారా Succession Certificate ఇప్పించమని అండర్ సెక్షన్ 372 ఆఫ్ ఇండియన్ సక్సెషన్ ఆక్ట్ ప్రకారం దాఖలు చేయగా సదరు పిటిషన్ **తేది: 04-07-2023వ తేదీకి** వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు గానీ లేక ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట పై తేదీని **ఉదయం 10.30 గం॥లకు** హాజరుఅయి మీ యొక్క ఆక్షేపణలను తెలియ పర్చుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా యావన్మందికీ తెలియపర్చడమైనది.

(By Order of the Hon'ble Court)
M.RAVI & P.HARISH VARMA
Advocates, Visakhapatnam.
Cell :9848257384

సముద్రాల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న జివిఎంసి అడిషనల్ కమిషనర్

ప్రజాశక్తి -ములగాడ : సముద్రాలతోనే మానవ జాతి మనుగడ ముడిపడి ఉందని, సముద్రాల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం ప్రపంచ సముద్రాల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, సముద్రాలను ప్యాక్టరీ రసాయనాలు, వ్యర్థాలతో కలుషితం చేయడం ప్రమాదాలను కోరి కొని తెచ్చికున్నట్లేనన్నారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు వై.అనసూయదేవి, వి.అంజలీదేవి, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆరిలోవ : ప్రపంచ సముద్రాల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ జంతుప్రదర్శన శాల ఆధ్వర్యంలో జూ పార్కు సాగర ద్వారం ఎదురుగా ఉన్న బీచ్‌లో గురువారం నిర్వహించిన కోస్టల్ క్లీనప్ విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకే వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎన్జిఒలు, ఇతర సంస్థలు, విద్యా సంస్థలు, నగర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, సముద్రతీరంలోని ప్లాస్టిక్ వస్తువులు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మాట్లాడుతూ సముద్రాలను, సముద్ర పర్యావరణ వ్యవస్థలను రక్షించడం, సముద్రాలపై అవగాహన పెంచడం అవసరమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి కృషిని అభినందిస్తూ, అందరికీ సర్టిఫికెట్లను అందజేశారు.

సముద్రాల సహజత్వాన్ని కాపాడుదాం

ఎంవిపి కాలనీ : సముద్రాల సహజత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు తెలిపారు. గురువారం ఆర్కే బీచ్‌లో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో 'వరల్డ్ ఓషన్స్ డే' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు లేనిదే జీవం లేదని, అలాగే సముద్రం లేనిదే హరిత భూమి లేదన్నారు.భూతాపాన్ని తగ్గించడానికి సముద్రాల అవసరం ఉందన్నారు. అటువంటి సముద్రాల్లో నేడు చేపలు, ఇతర జీవరాశుల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండడం ఆందోళనకర విషయమన్నారు. జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఎవిపి&హెచ్ డాక్టర్ రాజేష్, క్లస్టర్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, చందా శ్రీనివాసరావు, మార్కెటింగ్ హెడ్ బి ఉదయకుమార్, మనం-వనం డైరెక్టర్ శారదాదేవి, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సముద్రాలను పరిరక్షించకపోతే పెనుముప్పు

ఎంవిపి కాలనీ : సముద్రాలను పరిరక్షించకపోతే పెనుముప్పు తప్పదని గ్రీన్ క్లైమేట్ టీం ప్రతినిధి తిరునగర సాయిప్రకాష్ అన్నారు. గురువారం పిఎం పాలెం ధాత్రి సంస్థకు చెందిన అమ్మఒడి బాలల కేంద్రంలో సముద్రాల పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. అమ్మ ఒడి ప్రతినిధి విశాలాక్షి మాట్లాడుతూ గ్రీన్ క్లైమేట్ టీంతో కలిసి పర్యావరణ, జీవవైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొన్నారు.

బీచ్ క్లీనింగ్‌లో పాల్గొన్న ఎయు రిజిస్ట్రార్, విద్యార్థులు

ఎయు ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్

ఎంవిపి కాలనీ : సముద్రాలను సంరక్షించాల్సిన బాధ్యతను యువత గుర్తించాలని ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. గురువారం బీచ్‌రోడ్డులో తీరప్రాంత శుభ్రతలో భాగంగా విద్యార్థులతో బీచ్‌లోని చెత్తాచెదారం, వ్యర్థాలను ఏరివేయించారు. ఎయు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులతో పాటు నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఎల్ఆర్ విభాగాధిపతి ఆచార్య పి.జానకీరామ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విదేశీ యువతులతో వ్యభిచారం

ఆదర్శనగర్ ఆరెంజ్ హోటల్‌లో గుట్టుగా నిర్వహణ

మధ్యవర్తితో ఘర్షణతో వ్యవహారం వెలుగులోకి..

పోలీసుల అదుపులో ఇద్దరు థాయ్ యువతులు

టాస్క్‌ఫోర్సు దాడుల్లో పట్టుబడిన అరకు యువతి

ప్రజాశక్తి - ఆరిలోవ: విలాసాలకు విన్యాసాలకు, పడక పాన్పులకు విదేశీ యువతులను వాడుకుంటున్న ఘటన ఆరిలోవ స్టేషన్ పరిధి ఆదర్శనగర్లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఆరిలోవ శాంతి భద్రతల ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదర్శనగర్‌లోని హోటల్ ఆరెంజ్ ఇన్‌లో థాయిలాండ్‌కు చెందిన ఇద్దరు యువతులు, అరకుకు చెందిన ఒక యువతితో ఆ హోటల్ గదుల్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో థాయిలాండ్ యువతులకు మధ్యవర్తి మహేష్ అనే వ్యక్తికి మధ్య ఘర్షణ జరగడంతో థాయిలాండ్ యువతుల పాస్‌పోర్టు తీసుకుని ఆ వ్యక్తి థాయిలాండ్ యువతిపై చేయి చేసుకున్నాడు. దీనితో ఆగ్రహించిన థాయిలాండ్ యువతి నగర పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వాట్సాప్ ద్వారా జరిగిన విషయాన్ని ఫిర్యాదు చేసింది. దీనితో పోలీసు అధికారుల ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు హోటల్ ఆరెంజ్ పై దాడులు చేశారు. ఇంతలోపే మధ్యవర్తి మహేష్ జారుకున్నారు. దీనితో థాయిలాండ్ కు చెందిన ఇద్దరు యువతులను, అరకు కు చెందిన ఒక యువతిని పోలీసులు సంరక్షణా కేంద్రంలో ఉంచారని ఎస్ఐ తెలియజేశారు.

48వ వార్డులో గడపగడపకూ..

ప్రజాశక్తి- సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం, 48వ వార్డు ఎస్ఆర్ నగర్, ఇందిరానగర్-5, మహాత్మాగాంధీ నగర్, జవహర్‌లాల్ నగర్ తదితర ప్రాంతాల్లో వార్డు వైసిపి ఇన్‌చార్జి నీలి రవితో కలిసి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజాసమస్యలను తెలుసుకున్నారు. అర్హులై ఉండి, సంక్షేమ లబ్ధి అందకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సిఎం జగన్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు రాయుడు శ్రీను, 48వ వార్డు నేతలు కర్రి రామారెడ్డి, కండిపల్లి శ్రీను, రాంబాబు, శ్రీరామ్, భరత్, నరేష్, ఎర్ర శ్రీను, రామ, భాష, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, భోగవల్లి గోవింద్, గురువాజీ, కె.చిన్నా, వెంకటేష్, కనకరాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా కాశీవిశ్వేశ్వర ఆలయ ప్రతిష్ఠ

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి తొమ్మిదో వార్డు విశాలాక్షినగర్‌లో విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ గురువారం ఘనంగా నిర్వహించారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వార్డు టిడిపి ఇన్‌ఛార్జి బుదుమూరు గోవిందు పాల్గొని, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో విశాలాక్షినగర్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, ఒమ్మి పోలారావు, బాదరు బాలరాజు, నల్ల ఈశ్వరరావు, చిన్నారావు, పకీర్ పాల్గొన్నారు.

కాపీరైట్ చట్టంపై జాతీయ వెబినార్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా 'ఏఐ జనరేటెడ్ వర్క్స్ ఆథర్‌షిప్ అండ్ ఓనర్‌షిప్ అండర్ ద కాపీరైట్ యాక్ట్, 1957' అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్‌ను నిర్వహించారు. డిపిఐఐటి-ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ సదస్సులో 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 862 మంది విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, ఐపి నిపుణులు పాల్గొన్నారన్నారు. కాపీరైట్ చట్టం, ఏఐ జనరేటెడ్ వర్క్స్ తదితర అంశాలు మానవ జీవితంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయనే అంశంపై ప్రసంగించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి.విజయలక్ష్మి ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డాక్టర్ జిఆర్ రఘువేందర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

సమస్యలను వింటున్న కె.కె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. బుధవారం ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలుప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విన్నారు. అర్జీలను స్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధించి, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కార చర్యలు చేపట్టారు. మిగతా సమస్యలను పరిష్కరిస్తానని అర్జీదారులకు భరోసానిచ్చారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -గాజువాక : ఈ నెల 18న జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 11వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సమాఖ్య జిల్లా కన్వీనర్లు కె. అచ్యుతరావు, వై.రాంబాబు పిలుపు నిచ్చారు. గురువారం పెదగంట్యాడ పోతిన సన్యాసిరావు భవనంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తానని నమ్మించి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసపుచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ పేరుతో వంచనకు గురిచేసిందన్నారు. ఈ నేపథ్యంలో ఎఐవైఎఫ్ జిల్లా మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పాల్గొని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోరును శ్రీను, భీమరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

రైల్వే డాక్టర్ ఇంటిపై దాడి బాధ్యులను శిక్షించాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : రైల్వే డాక్టర్ విజయ్‌కుమార్ ఇంటిపై దాడికి పాల్పడిన డాక్టర్లు కాశీపతి, మహేష్ కుమార్, లక్ష్మణరావులను తక్షణమే సస్పెండ్ చేయాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేశారు. దోషులకు వత్తాసు పలికడంతోపాటు బాధిత ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగులను అక్రమంగా బదిలీ చేసిన డిఆర్ఎం అనూప్‌కుమార్ శతపతిపై చైర్మన్ ఆఫ్ రైల్వే బోర్డు (సిఆర్‌బి) విచారణ జరిపించాలని కోరారు. వాల్తేరు రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో దళిత డాక్టరు, నర్సులపై వివక్ష, లైంగిక వేధింపులపై అంతర్గత విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రశ్నించే వారిని, సాక్ష్యం చెప్పేవారిని భయపెట్టి బదిలీలు చేస్తున్న వైఖరికి స్వస్తి పలకాలని కోరారు. గురువారం విశాఖ అంబేద్కర్ భవన్‌లో విదసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైల్వే, స్టీల్‌ప్లాంట్, డిఫెన్స్, పోర్టు, ఆర్‌టిసి, యూనివర్సిటీ, తదితర సంస్థల ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగ సంఘాలు, రాష్ట్రస్థాయి దళిత సంఘాలు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటరావు మాట్లాడుతూ . ప్రశంసనీయ సేవలతో అందరి మన్ననలు పొందిన దళిత వైద్యుడు విజయకుమార్ ఇంటిపై సీనియర్ డాక్టర్లు కాశీపతి, మహేష్‌కుమార్, లక్ష్మణరావు, మరో ముగ్గురు ఉద్యోగుల సాయంతో దాడి చేసి కుటుంబసభ్యులను భయపెట్టడంతోపాటు కులం పేరుతో దూషించారన్నారు. దీనిపై పోలీసులకు సాక్ష్యం చెప్పాడన్న కక్షతో రమేష్‌బాబు అనే ఉద్యోగిని బదిలీ చేయడంతోపాటు ప్రసాద్ అనే ఉద్యోగిని విధుల నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. సూరిబాబు, వాసుదేవరావు అనే మరో ఇద్దరు ఉద్యోగులను బదిలీ చేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. దళిత నర్సును లైంగికంగా వేధించారన్న ఆరోపణలతో డాక్టర్ కాశీపతిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుతోపాటు ఐపిసి 354కింద కేసు నమోదై ఉందన్నారు.అనేక అక్రమారోపణలున్న వీరికి డిఆర్ఎం వంతపాడడం దుర్మార్గమన్నారు అఖిల భారత ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల అసోసియేషన్ నాయకుడు మోహనరావు మాట్లాడుతూ, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోకుంటే, కేంద్ర రైల్వేబోర్డుకు, కేంద్ర విజిలెన్స్ కమిషన్, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. భీమ్‌సేవ వార్ నేత చిన్నారావు మాట్లాడుతూ, బాధ్యులపై చర్యల్లో జాప్యం జరిగితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. స్టీల్‌ప్లాంట్, పోర్ట్ ఇతర సంస్థల ఎస్‌సి ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు వేమన, పోడదాసి సుధాకర్, కొల్లాబత్తుల వెంగళరావు, సంపూర్ణం, హరిబాబు, రాజేంద్ర ప్రసాద్, మాటూరి శ్రీనివాసరావు, దుర్గారావు గోలమాల అప్పారావు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

19 నుంచి మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నేత వెంకటరెడ్డి

జయప్రదం చేయాలని వెంకటరెడ్డి పిలుపు

ప్రజాశక్తి -పిఎం.పాలెం : కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్‌తోపాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఎంప్లాయిస్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల యూనియన్, సిఐటియు గౌరవాధ్యక్షులు పి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం చంద్రంపాలెం జెడ్‌పి హైస్కూలు ఆవరణలో .జివిఎంసి 5, 6, 7, 8 వార్డుల ప్రజారోగ్య కార్మికులు, క్లాప్ డ్రైవర్స్ సంయుక్త సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి ఈనెల 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమ్మె చేయాలని నిర్ణయించారన్నారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వానికి పలుమార్లు ప్రాతినిధ్యం చేసినా, సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు వెళ్లాల్సి వస్తోందని, కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ లోగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి, సమ్మెను నివారించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎంవి ప్రసాద్ సిఐటియు నాయకులు సిహెచ్ శేషుబాబు, ఎస్ రామప్పడు, కె. నాగ, బి పప్పి, ఎస్ అప్పలకొండ, క్లాప్ డ్రైవర్స్ కె.సన్ని, ఎస్,చిన్న, ఎం రాజు, అశోక్, బి శివ, పి శ్రీను, పి రాంబాబు పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన

బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను శిక్షించాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యాన నిరసన ప్రదర్శన

గోపాలపట్నం హైస్కూల్లో నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి- గోపాలపట్నం : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని విశాఖపట్నం డివైఎఫ్ఐ నాయకుడు బలివాడ వెంకటరావు డిమాండ్ చేశారు గురువారం గోపాలపట్నం జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో మహిళా క్రీడాకారులకు మద్దతుగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత్ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఉన్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్ క్రీడాకారుల పట్ల అనుచిత వైఖరిపై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నెలరోజులకు పైగా అందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే బ్రిజ్‌భూషణ్‌ను ఆ పదవి నుంచి తొలగించి, కేసు నమోదు చేసి అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు. రెజ్లింగ్ సమాఖ్య జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని రెజ్లర్లు శాంతియుత నిరసన ర్యాలీ చేస్తుంటే, వారితోపాటు వారికి మద్దతిచ్చిన క్రీడాకారులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రజాస్వామ్యవాదులు ఈ చర్యను ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. కార్యక్రమంలో నితిన్ యాదవ్ రాజు, శ్రీనివాస్, పృధ్వీ, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు

జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో

భాగ్యేష్‌కు స్వర్ణ పతకం

స్వర్ణ పతకం సాధించిన భాగ్యేష్

ప్రజాశక్తి -భీమునిపట్నం : జాతీయస్థాయి మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భీమిలికి చెందిన కోలా భాగ్యేష్ స్వర్ణ పతకం సాధించాడు. ఈ నెల 6,7,8 తేదీల్లో అనంతపురం జిల్లాలో జరిగిన అండర్ -13 విభాగంలో ఎపి తరపున పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్వయంకృషి తనను ఈ స్థాయికి చేర్చాయని భాగ్యేష్ అంటున్నాడు. జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో స్వర్ణపతకం సాధించిన భాగ్యేష్‌ను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాల్తేర్ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ మామిడి రమణ, కార్యదర్శి సూర్యనారాయణ, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు

ఎన్‌ఎంఎంఎస్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఆరిలోవ : నేషనల్ మెరిట్ మీన్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్ష సంచాలకుల వెబ్‌సైట్‌లో ఈ ఫలితాలను ఉంచినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన జాతీయస్థాయి ఉపకార వేతన పరీక్ష ఫలితాలకు సంబంధించి ఎంపికైన విద్యార్థుల మెరిట్ కార్డులను త్వరలో సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపించనున్నట్టు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వెంటనే ఏదైనా జాతీయ బ్యాంకులో విద్యార్థి పేరున సేవింగ్ అకౌంట్ తీసుకొని, తండ్రి లేదా తల్లిని జాయింట్ చేసుకోవాలన్నారు. విద్యార్థి ఆధార్ నెంబర్‌ను మాత్రమే అకౌంట్‌కు జతపరచాలన్నారు. సేవింగ్ అకౌంట్‌లు తప్ప మరే ఇతర అకౌంట్‌లు పనిచేయవన్నారు.

రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్థాపన చేస్తున్న మేయర్, ఉత్తర సమన్వయకర్త రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తోందని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. గురువారం 14వ వార్డు బాలయ్య శాస్త్రి లేఅవుట్ వద్ద వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో రూ. 2.50కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కెవిబిఎస్ఎన్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, లంక భాస్కర్, బల్ల శ్రీనివాస్, కోడూరు సత్యనారాయణ, నవీన్ భోగలింగేశ్వరరావు, శేషు, ప్రవీణ్ వర్మ, జివిఎంసి ఇఇ శ్రీనివాసరావు, ఎఇ శ్రీరామమూర్తి వర్క్ ఇన్‌స్పెక్టర్ అనిల్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన

సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డు అబిద్‌నగర్ వద్ద రూ.96లక్షలతో రహదారి ఆధునికీకరణ పనులకు వార్డు కార్పొరేటర్, జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం సమీపంలోని జివిఎంసి పార్కును సందర్శించి, పార్కు ప్రాంగణంలో సోలార్‌ల్యాంప్‌ను ప్రారంభించారు. రహదారి ఆధునికీకరణ పనులను నాణ్యతతో చేపట్టి, గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అబీబ్‌ఖాన్, కిషోర్, బాక్సర్ వెంకటరావు, బాబూరావు, హీర, గోపి, రెడ్డి, ఆదినారాయణ, కె నాగమణి, శ్యామల, సీతారాములు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం 72వ వార్డులో రూ. 1.07కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ఆయా నిధులతో రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీలు, ప్రహరీల మరమ్మతులు వంటి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. 72వ వార్డు కార్పొరేటర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ వార్డు పరిధిలోని చైతన్యనగర్, ఉడాకాలనీలలో రోడ్లు , డ్రైనేజీ పనులు, వంద అడుగుల రోడ్డులోని అంబేద్కర్ పార్కు ప్రహరీ మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రతినిధులు దుర్గాప్రసాద్, ప్రభాకర్, అప్పలస్వామి, కర్రి నాగేశ్వరరావు, మద్దాల రామారావు, జి.ఆనంద్, ఎస్‌వి సుబ్బారావు, జె.వెంకటేశ్వరరావు, దాసరి సుధాకర్ , ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి.

రూ.12 కోట్లతో రహదారుల పునర్నిర్మాణం

శంకుస్థాపన చేస్తున్న మంత్రి అమర్, ఎమ్మెల్యే అదీప్‌రాజు

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి నుంచి సబ్బవరం, అలాగే సబ్బవరం నుంచి అస్సపల్లి, ఇంకా మండలంలో మరికొన్ని ప్రధాన రహదారులను రూ. 12కోట్లతో పునర్నిర్మాణ పనులకు రాష్ట్రమంత్రి గుడివాడ అమర్‌నాథ్, స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రధాన రహదారుల పునర్నిర్మాణంతో రాకపోకల కష్టాలు తొలగిపోవడం తోపాటు ప్రమాదాలను నియంత్రించ వచ్చున్నారు. అలాగే విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వెళ్లే రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయంతో త్వరలోనే కేంద్ర మంత్రులతో కలిసి సిఎం జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారన్నారు. విశాఖను వాణిజ్యపరంగా మరింత పురోభివృద్ధి పథంలో నడిపించేందుకు వైసిపి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మధుపాడ నాగమణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు

డ్రాయింగ్ పోటీల్లో విజేతల ప్రకటన

ప్రథమ బహుమతి పొందిన చిత్రం ఇదే

ప్రజాశక్తి -విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 5వ తేదీన క్వీన్ మేరీ స్కూల్లో టిటిసి విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలను ప్రకటించారు. పర్యావరణ కాలుష్యం భూమిని మింగేస్తున్నట్టు విద్యార్థిని ఎన్.హైందవి వేసిన చిత్రం ప్రథమ స్థానంలో నిలిచిందని డ్రాయింగ్ టీచర్ రాజేటి కరుణాకర్ తెలిపారు. ద్వితీయ స్థానంలో కొండగొర్రె ఉదయ్ కుమార్, తృతీయ స్థానంలో భీష్మ వేసిన చిత్రాలు నిలిచాయన్నారు. విజేతలను అభినందించారు.

వృద్ధులకు వితరణ

దాతలు సమకూర్చిన భోజనాలు చేస్తున్న వృద్ధులు

ప్రజాశక్తి- మధురవాడ : తనకున్న దాంట్లో ఎంతో కొంత ఇతరులకు సాయం చేస్తే, దానిలో ఉన్న తృప్తి, ఆనందం చెప్పలేమని మిధిలాపురి వుడకాలనీ వెంకటేశ్వర ఆలయం ధర్మకర్త సాయిలీలాలక్ష్మీ మూర్తి అన్నారు. గురువారం ఐఎన్ఎస్ కలింగ సమీపంలో ఉన్న సద్గుర సేవాశ్రమంలోవృద్ధులకు మూడు మూడుపూటాల సంతృప్తికరమైన భోజనంతోపాటు వస్త్రాలను అందించారు. ఏటా వేసవిలో అక్కయ్యపాలెం, పెందుర్తి, భీమిలిలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒకరోజు భోజనంతోపాటు వస్త్రాలను ఆనవాయితీగా ఇస్తున్నారన్నారు. మధురవాడలోని ఆశ్రమ వృద్ధులకు త్వరలో అందిస్తానన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతులలో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఆపరేషన్స్ ఎఇఇ సురేష్ కుమార్ తెలిపారు. జివిఎంసి మూడో జోన్ ఇఇ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దిపాలెం, పొడుగుపాలెం, చందక గొట్టిపల్లి, కుసులువాడ , గొల్లలపాలెం, జగన్నాథపురం, వెంకటాపురం, బిపి కల్లాలు, పల్లిపేట, వేములవలస, ఆనందపురం, లోడగలవానిపాలెం తదితర గ్రామాలలో గృహ,వాణిజ్య, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు

జ్యోతి ప్రజ్వలన చేసి ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, ఎన్‌టిపిసి అధికారులు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

ముగిసిన జిఇఎం-2023 వర్క్‌షాప్

ప్రజాశక్తి -పరవాడ

ఎన్టీపీసీ సిఎస్ఆర్ చొరవతో నిర్వహించిన బాలిక సాధికారత మిషన్ జిఇఎమ్ -2023 వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఎన్టీపీసీ సింహాద్రిలో మే 12న ప్రారంభమై జూన్ 8వ తేదీ వరకు జరిగింది. బుధవారం ముగింపు సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెకు సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సంజయ్ కుమార్ సిన్హా జిఇఎమ్ ప్రోగ్రామ్ యొక్క మొత్తం భావన, దాని నిర్మాణాలను వివరించారు. 120 మంది జిఇఎమ్ గర్ల్స్ చేసిన 4 వారాల ప్రయాణాన్ని హైలైట్ చేస్తూ ఒక వీడియో కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ స్వీయ-ఆధారపడటం యొక్క ప్రాముఖ్యతను, ఒక ఆడపిల్లకు విద్యను అందించడం వలన దేశానికి విద్యాబోధన ఎలా జరుగుతుందనే దానిపై ఉద్ఘాటించారు. జీవితంలోని సవాళ్లను స్వీకరించి, వారి అభ్యాసాల నుండి ఎదగాలని సూచించారు.

నిరుపేద బాలికలు తమ జీవితాల్లో సాధికారత, స్వాతంత్ర్యం పొందేందుకు ఎన్‌టిపిసి సింహాద్రి అటువంటి అభ్యసన, పోషణ వేదికను అందించడాన్ని ఆమె ప్రశంసించారు. అనంతరం "బేటీ బచావో, బేటీ పఢావో", "రైతుల జీవితం, పోరాటం" జాతీయ సమైక్యత వంటి ముఖ్యమైన అంశాలపై నృత్యం, గానం, ఆత్మరక్షణ, స్కిట్‌ల రూపంలో అద్భుతమైన ప్రదర్శనలు జరిపారు. సృజనాత్మకతను పెంపొందించడానికి, మానసిక, సామాజిక, భావోద్వేగ ఎదుగుదలకు పదును పెట్టడానికి, నేర్చుకోవడాన్ని ఉత్తేజకరమైన, ఆకర్షణీయమైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చడానికి బాలికలను ప్రేరేపించిన చొరవను ఈ వర్క్‌షాప్ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. జిఇఎమ్ వర్క్‌షాప్‌లోని విద్యార్థులు తమ నెల రోజుల అనుభవాలను వారి తల్లిదండ్రుల నుండి టెస్టిమోనియల్‌లతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతిని ఎన్‌టిపిసి యాజమాన్యం సత్కరించింది. సింహాద్రి హెచ్ఆర్ హెడ్ రమా డి శర్మ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విపిజి-3 చీఫ్ జనరల్ మేనేజర్ బి రామారావు, జిఎమ్ డిపి పాత్ర, జిఎమ్‌లు, సింహాద్రి ఉద్యోగులు, దీపిక లేడీస్ క్లబ్ అధ్యక్షులు అంజు సిన్హా, బిబిపిఎస్ ప్రిన్సిపాల్, దీపికా లేడీస్ క్లబ్, సిఎస్ఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

లోకేష్‌ను సత్కరిస్తున్న మళ్ల సురేంద్ర తదితరులు

డి-15 టైటిల్ విన్నర్ లోకేష్‌కు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి

మల్లెమాల ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈటీవీ డి-15 టైటిల్ విన్నర్ అయిన అనకాపల్లి నృత్య కళాకారుడు కర్రి లోకేష్‌ను హనుమాన్ యూత్ ఆధ్వర్యాన టిడిపి నాయకులు మళ్ల సురేంద్ర గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ సంవత్సరం పాటు ఈటీవీ డి-15 ఫైనల్‌లో పాల్గొని విన్నర్స్ అయిన టీంలో మన అనకాపల్లి డ్యాన్స్ కళాకారులు ఉండడం, విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చలనచిత్ర రంగంలో మంచి కొరియోగ్రాఫర్‌గా రాణించాలని ఆశీర్వదించారు.

సూర్యనారాయణను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి గంటా

సూర్యనారాయణకు గంటా ఆశీర్వాదం

ప్రజాశక్తి- కశింకోట

తెలుగు యువత కశింకోట మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సిదిరెడ్డి సూర్యనారాయణ వివాహం సందర్భంగా ఆయన్ను మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆశీర్వదించారు. మాజీ ఎంపీటీసీ అద్దేపల్లి బాబూరావు కుమార్తెతో సూర్యనారాయణ వివాహం శుక్రవారం జరగనుంది. ఈ నేపథ్యంలో ముందస్తుగా గంటా శ్రీనివాసరావు పెళ్లి కుమారుడు సూర్యనారాయణను, పెళ్లి కుమార్తెను వేర్వేరుగా కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు బుదిరెడ్డి అప్పుడు, షేక్ దర్గా, గొంతుని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, జెర్రిపోతుల నూకనాయుడు, గొల్లవిల్లి ప్రవీణ్, తిర్రి చిరంజీవి, చెట్టిపల్లి అప్పలనాయుడు పాల్గొన్నారు

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

అవినీతి లేకుండా సంక్షేమ పథకాల అమలు

ప్రజాశక్తి-చోడవరం

ఎటువంటి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని లక్కవరం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు అమలు కాని హామీలు గుప్పిస్తున్నాయని, వాటిని నమ్మరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో డ్రైనేజీ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఎస్సీ కాలనీలో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువ సత్యారావు, ఎంపీపీ గాడి కాసు, స్థానిక సర్పంచ్ శ్రీరామ్‌రెడ్డి వెంకటరమణ, పిఆర్‌డిఈ ప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో చైతన్య, వైసిపి నాయకులు బొట్టేటి సూర్యనారాయణ, సేనాపతి శ్రీనివాసరావు పళ్ళ నర్సింగరావు, లక్కవరం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ శానిటేషన్ ఆయాలకు

కనీస వేతనం అమలు చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ నిర్వహణకు ప్రభుత్వం నియమించిన ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో గురువారం స్కూలు శానిటేషన్ ఆయాల సమావేశం జరిగింది.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకర్రావు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేస్తున్న వీరికి నెలకి కేవలం 6 వేల రూపాయలు వేతనం చెల్లించడం దారుణమన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేదని, రక్షణ పరికరాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రక్షణ పరికరాలు ఇవ్వాలని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక చోట్ల రాజకీయ ఒత్తిడి, తొలగింపులు చేస్తున్నారని ఈ నేపథ్యంలో వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మండల స్కూల్ శానిటేషన్ ఆయాలు పల్లా దేవి, రూప, నాగమణి, నూక రత్నం, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన

ప్రజాశక్తి-కశింకోట

మండలంలోని జి.భీమవరం, ఆనందపురం గ్రామాల్లో ఘన జీవామృతం దినోత్సవం సందర్భంగా రైతులకు సేంద్రియ ఎరువుల తయారీపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవామృతం ఎరువులు తయారు చేసి ఉపయోగించాలని సూచించారు. ఈ ఎరువుల కూరగాయలు, ఆకుకూరల దిగుబడి అధికంగా వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ద్వారపూడి రమణ, ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి, కాయల దేవి, మహిళ మండల అధ్యక్షురాలు అరుణ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి గురువారం శారదా పీఠాధిపతి స్వామి స్వరూపా నందేంద్ర, రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ముందుగా వారికి ఆలయ మర్యాదలతో వైసిపి నాయకులు దాడి జయవీర్, దాడి రత్నాకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో యాగశాల నిర్మించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వాస్తు హోమాన్ని నిర్వహించారు. శంఖు శిలలు స్వామీజీ అభిషేకాలు నిర్వహించారు. దేవస్థానం తరుపున స్వామిని, మంత్రి అమర్నాథ్‌ని ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. మొదటి దశలో మూడున్నర కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు ఆలయ పర్యవేక్షకులు దాడి జయవీర్ తెలిపారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత, ఆలయ కార్యనిర్వాహణాధికారి బండారి ప్రసాద్, ఉపసపది శ్రీనివాసాచార్యులు, జిల్లా ఏసీ ఎస్.రాజారావు, కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్, స్వరూపానందేంద్ర, దాడి జయవీర్, దాడి రత్నాకర్ తదితరులు

సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ ఇస్తున్న సిబ్బంది

ఆసరా డబ్బులు విత్‌డ్రాకు బ్యాంకుల మోకాలడ్డు

ఇబ్బంది పడుతున్న డ్వాక్రా సంఘాల సభ్యులు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

దేవుడు వరమిచ్చినా... పూజారి కరుణించనట్లు తయారైంది డ్వాక్రా సంఘాల సభ్యుల పరిస్థితి. ప్రభుత్వం వైఎస్‌ఆర్ ఆసరా పథకంలో భాగంగా రుణమాఫీ నగదును గ్రూపు ఖాతాలో జమ చేసినా బ్యాంకర్లు మాత్రం ఆ నగదును ఇవ్వడానికి ఆసక్తి చూపటం లేదు. దీంతో డ్వాక్రా సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుచ్చయ్యపేట మండలంలో 1297 డ్వాక్రా గ్రూపులకు గాను వైఎస్ఆర్ ఆసరా కింద రుణమాఫీ నగదు రూ.7.64 కోట్లు ప్రభుత్వం ఖాతాల్లో జమ చేసింది. మండలంలో ఏప్రిల్ 1న స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ చెక్కులను డ్వాక్రా సంఘాల సభ్యులకు పంపిణీ ప్రారంభించారు. మండలంలో అన్ని గ్రూపులకు ప్రభుత్వం నగదును జమ చేసే సరికి రెండు నెలల కాలం పట్టింది. ఆ నగదును గ్రూపుల ఖాతాల నుండి తీర్మానం చేసి సభ్యుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడానికి మండలంలోని కొన్ని బ్యాంకుల మేనేజర్లు ఆసక్తి చూపటం లేదు. డ్వాక్రా సంఘాల సభ్యులు నగదును విత్‌డ్రా చేయడానికి తీర్మానాలు రాసుకొని బ్యాంకుకు తీసుకెళ్తే.. ఇప్పుడు కాదు.. తర్వాత రండి... అంటూ తిప్పుతున్నారని పలువురు డ్వాక్రా సభ్యులు వాపోయారు. ముఖ్యంగా మండలంలోని వడ్డాదిలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారు తీర్మానాలు రాసుకొని బ్యాంకుకు వెళ్లినా నగదు ఇవ్వడం లేదని వడ్డాదికి సాయి దుర్గ, శ్రీసత్య, శ్రీశ్రీనివాస డ్వాక్రా సంఘాల సభ్యులు సుంకర చిట్టెమ్మ, కాసులమ్మ, రమణమ్మ, చిన్నమ్మలు, అమ్మాజీ తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన సొమ్మును చెల్లించడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని వీరు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజును వివరణ కోరగా కొన్ని బ్యాంకులు ఆసరా నగదును ఇవ్వడానికి ఇబ్బందులు పెడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఈ సమస్యను జిల్లా అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని డ్వాక్రా సభ్యులు కోరుతున్నారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో కుంభకోణానికి సిద్ధం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్మార్ట్ మీటర్లు కొనుగోలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.17 వేల కోట్లు కుంభకోణానికి తెర లేపిందని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో కంటే అత్యధిక ధరకు స్మార్ట్ మీటర్లు కొనుగోలుకు టెండర్లు వేశారని, దీని వల్ల రైతాంగానికి మరోసారి షాక్ ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రతి నెల కరెంటు బిల్లుల్లో ఎనర్జీ ఛార్జీలు, ఫిక్సడ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రికల్ డ్యూటీ, సర్ ఛార్జీ, ట్రూ ఆఫ్ ఛార్జీ, ఎఫ్‌పిపిఎ ఛార్జీలు వేసి వినియోగదారులను పీడించుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల్లో వ్యవసాయ బావులకు వాడుతున్న మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, మోటార్ల రేటు కన్నా మీటర్ ధర రెట్టింపు ఉందని తెలిపారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్ టెండర్ ఆదాని కంపెనీకి, వ్యవసాయ పంపు సెట్ల స్మార్ట్ మీటర్ టెండర్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్‌కు ఇచ్చారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం పలు రకాలు పన్నులు, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు పెంపు వంటి భారాలు ప్రజలపై మోపుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు దాడి ముసలి నాయుడు, వరహా నర్సింహారావునాయుడు, క్రరి మల్లేశ్వరరావు, విల్లూరి రమణబాబు, బోడి వెంకట్రావు, సత్యనారాయణ, ఎలమంచిలి బంగార్రాజు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు

10న సినీ నటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఈ నెల 10న ఘనంగా నిర్వహించనున్నట్లు పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెతకంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పరమేశ్వరి జంక్షన్‌లో ఉన్న భక్తాంజనేయ స్వామి కోవెల ఆవరణలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్, సంత బయలు జంక్షన్, ముదిరాజ్ కాలనీ, శ్రీపరమేశ్వరి పార్క్ జంక్షన్, బాలకృష్ణ బస్ స్టాప్, మెయిన్ రోడ్డు, నాగవంశం వీధి, లక్ష్మీదేవి పేట బాలకృష్ణ బస్ స్టాప్, చోడవరం రోడ్డు, మండలంలోని తుమ్మపాల, వెంకు పాలెం, సీతానగరం, కశింకోట మండలం బయ్యవరం, విస్సన్నపేట, జమాదులపాలెం, పరవాడపాలెం, తాళ్లపాలెం తదితర సెంటర్లో బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు పొలిమేర నాయుడు, దూలం ప్రసాద్, విల్లూరి అప్పలనాయుడు, చదరం శివ అప్పారావు, కోరుబిల్లి నాయుడు, ఆడారి త్రినాధరావు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల రామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడి మహాలక్ష్మి పండగ

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని ఉప్పవరం గ్రామంలో శ్రీమరిడి యూత్ ఆధ్వర్యంలో మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండగ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి సారె ఊరేగింపు జరిగింది. కోలాటం, మందు గుడి సామాగ్రితో ఎంతో వైభవంగా అమ్మవారిని సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు, నాయకులు కాయల వెంకట అప్పలరాజు, కాయల నాగేశ్వరరావు, చిన్ని రాము, కాయల నాగేశ్వరరావు, మోదుపు నాగేశ్వరరావు, కాయల శీను, పల్లెల రాము, గణేష్ మహిళలు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న స్థానికులు

ప్రధాన రహదారిపై గోతులు

మరమ్మతులు చేసిన ఐదు నెలలకే యథాస్థితికి..

ప్రజాశక్తి- కశింకోట

మండలంలోని తాళ్లపాలెం జంక్షన్ నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన రహదారిలో తాళ్లపాలెం సంత సమీపంలో మళ్లీ గోతులు పడ్డాయి. గతేడాది ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు ఉండేవి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడేవారు. వర్షాలు పడినప్పుడు ఈ గోతుల్లో వాహనాలు దిగబడిపోయిన సందర్భాలున్నాయి. ఎదురు ఎదురుగా రెండు లారీల టైర్లు దిగబడి పోవడంతో నాడు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే 2022 డిసెంబర్ 30న మాకవరపాలెం మండలంలో వైద్య కళాశాల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా ఇక్కడున్న గోతులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేశారు. అయితే పనుల్లో నాణ్యత లేకపోవడంతో మరమ్మతులు చేసిన ఐదు నెలలకే అదే ప్రాంతంలో మళ్లీ పెద్దపెద్ద గోతులు పడ్డాయి. కొద్ది రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు ఈ గోతుల్లో నీరు చేరడంతో ప్రమాదకరంగా మారాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి గోతులను పూడ్చాలని, నాణ్యతగా పనులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

తాళ్లపాలెం-నర్సీపట్నంతో రోడ్డులో సంత సమీపంలో ఉన్న గోతులు

పలువురు అధికారులు బాధ్యతల స్వీకరణ

అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిపి జయలక్ష్మి

ప్రజాశక్తి -మునగపాక రూరల్

కొత్తగా నియమితులైన మండల అధికారులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మునగపాక ఎంపీడీవోగా మన్మధరావు, తహశీల్దారుగా ప్రకాష్‌రావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏవో)గా ప్రసాద్ కుమార్ మండల కేంద్రంలోని వారి వారి కార్యాలయాల్లో బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో ఏవోగా పనిచేసిన మన్మధరావు ఉద్యోగోన్నతిపై మునగపాక ఎంపీడీవోగా వచ్చారు. తహశీల్దారు ప్రకాష్‌రావు పరవాడ నుండి బదిలీపై ఇచ్చారు. అనకాపల్లిలో ఏవోగా పని చేసిన ప్రసాద్‌కుమార్ బదిలీపై ఇక్కడకు ఏఓగా వచ్చారు. గతంలో ఇక్కడ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా పనిచేసిన రవికుమార్ ఉద్యోగోన్నతిపై ఎంపీడీవోగా బొబ్బిలికి బదిలీ అయ్యారు. కొంత కాలంగా ఇన్‌ఛార్జి తహశీల్దారు ఉండగా, ప్రకాష్ రావు రాకతో ఆ పోస్టు భర్తీ అయింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి, సిబ్బంది, స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంపిడిఒకు అప్పలనాయుడు బాధ్యతలు స్వీకరణ

యలమంచిలి రూరల్ : ఎలమంచిలి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ)గా కె.అప్పలనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రసాదరావు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా పని చేశారు. నూతన ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన అప్పలనాయుడు శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మండలంలో సర్పంచులు, అధికారులు అప్పలనాయుడుకు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అప్పలనాయుడు మాట్లాడుతూ యలమంచిలి, పరిసర గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తానని, దీనికి సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

యలమంచిలి ఎంపిడిఒకు పుష్పగుచ్ఛాలు ఇస్తున్న సిబ్బంది

ఆలయం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మరిడిమాంబ ఆలయం ప్రారంభం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని పంగిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ అమ్మవారి ఆలయాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు ఉదయం నుండి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా చోడవరం మాజీ శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్.రాజు, టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ రుత్తల రాము, పార్టీ మండల అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

10న 'నరాల వ్యాధుల నివారణ, చికిత్స'పై సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి శ్రీగౌరీ గ్రంథాలయం 80 వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 10న 'నరాల వ్యాధుల నివారణ, చికిత్స' అన్న అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రంథాలయంలో ఆ రోజు సాయంత్రం 4 గంటలకు జరుగు ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ న్యూరో సర్జరీ నిపుణులు, ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి చెందిన బెంగుళూరు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సస్ ఆసుపత్రి పూర్వపు ప్రధాన అధిపతి డాక్టర్ ఎం.భాస్కరరావు హాజరవుతారని పేర్కొన్నారు. నరాల వ్యాధుల నివారణ, చికిత్స, మందుల ద్వారా తగ్గని పిట్స్ వ్యాధి, మతిమరుపు, బ్రెయిన్ ట్యూమర్ (మెదడులో కణితులు), పక్షవాతంతో పాటు మెదడుకు సంబంధించిన వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సదస్సులో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సదస్సుకు యువతీయువకులు, విద్యార్థులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు నర్సీపట్నంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-చోడవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ నెల 9న శుక్రవారం సుమారు 15 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పిజి వరకు చదువుకొని, 18 నుండి 35 సంవత్సరముల లోపు వయసు గల యువతీ యువకులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7036363272 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

పైపులైన్ ధ్వంసంతో
నిలిచిన తాగునీటి సరఫరా

ప్రజాశక్తి-రోలుగుంట: ఫ్లోరైడ్ గ్రామాలకు నాలుగు రోజుల నుండి మంచి నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోలుగుంట మండలం 11 గ్రామాలకు 10,000 మంది జనాభాకు ఫ్లోరైడ్ గ్రామాలుగా గుర్తించారు. బియన్ రోడ్డు కల్వర్టు మరమ్మతుల్లో భాగంగా 120 అడుగుల పైప్ లైన్‌ను ధ్వంసమైంది. నేటికీ నాలుగు రోజులవుతున్నా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మరమ్మతులు చేయకపోవడంతో ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ను ఆశ్రయిస్తున్నారు. తక్షణమే మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు డిమాండ్ చేశారు.

దెబ్బతిన్న పైప్‌లైన్

డిటిగా వరహాలు

ప్రజాశక్తి-రోలుగుంట: మండల డిప్యూటీ తహశీల్దార్‌గా కె.వరహాలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రావికమతం లో పని చేస్తూ బదిలీపై రోలుగుంట మండలం వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ త్రివేణి బుచ్చయ్యపేట బదిలీ అయ్యారు.

మొక్కలు నాటుతున్న చైర్ పర్సన్ రామలక్ష్మి

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-నక్కపల్లి: మొక్కలు నాటడంతో పర్యావరణం పరిరక్షించబడుతుందని వేంపాడు పీఏసీఎస్ చైర్‌పర్సన్ సూరకాసుల రామలక్ష్మి గోవింద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేంపాడు పిఎస్‌సిఎస్ ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి తుమ్మల వీరప్పుడు, డిసిసిబి సూపర్ వైజర్ జోగినాయుడు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు:ధర్మశ్రీ

ప్రజాశక్తి-రోలుగుంట: ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం మండలంలోని బుచ్చంపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉలబాల రాము, జెడ్పీటీసీ పోతల శ్రీనివాసరావు, ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ధర్మశ్రీ

డొంకాడలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కొత్తఎల్లవరం సమీపంలోని డొంకాడ గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు రెండు గంటలు ప్రయాణం చేసి వైద్య బృందం ఏఎన్ఎం రామలక్ష్మి, ఆమె భర్త రాజు సాయంతో గ్రామానికి చేరుకొని పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బేతా అశ్వని శైలజ, బుద్దా ధనుంజయ్, గొర్లె మధుసూధనరావు, 104 సిబ్బంది, వాటంటీర్ తాంబెలి సత్తిబాబులు పాల్గొన్నారు.

పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సమీకృత వ్యవసాయంపై శిక్షణ

ప్రజాశక్తి-గొలుగొండ: స్థానిక ఎఫ్‌పిఒ కార్యాలయం వద్ద ఎఫ్‌పిఒ డైరెక్టర్లకు, సిబ్బందికి సమీకృత వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఏపీఎం ఎఫ్‌పిఒ జగన్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి 5 నుండి 10 వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. 250 నుండి 300 కుటుంబాలను ఐఎఫ్‌సి క్లస్టర్‌గా ఎంపిక చేసుకొని మండలం అంతా సమీకృత వ్యవసాయం సాగు చేయడంపై వివరించారు. సంవత్సరం పొడవున 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ప్రతి కుటుంబం కూడా ప్లాన్ చేసుకోవాలన్నారు. మండల ఏపీఎం పట్నాల మంగ మాట్లాడుతూ, రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెటర్నరీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, పశు సంపదతో ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్, అగ్రికల్చర్, సిసిలు, ఎఫ్‌పిఒ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శిక్షణ ఇస్తున్న అధికారులు

మలేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని గొడిచెర్ల పి హెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం వైద్యాధికారులు, సిబ్బంది మలేరియా మాసోత్సవంలో భాగంగా వ్యాధి నిర్మూలన, చికిత్స, జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలతో ప్రజలు అనేక రోగాల బారిన పడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎంఎస్‌వి ప్రసాద్, యువిఎస్ శ్రీనివాసరావు, రామకృష్ణ, గణపతిరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న వైద్యులు, సిబ్బంది

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-మునగపాక రూరల్

వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం ఉపాధ్యాయులు శివకోటి దుర్గాప్రసాద్ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ ఇచ్చారు. ఆంగ్ల భాష యొక్క ప్రాధాన్యత, పోటీ పరీక్షలలో ఎదుర్కొనే విధానం మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి ఎల్వి రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్ల జగదీష్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

చోడవరం : చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు డ్రాయింగ్, చదరంగం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జి తిరుమల, కుమారి డ్రాయింగ్ మాస్టర్ పి.శివ పాల్గొన్నారు.

ములగాడ : మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో గురువారం చిన్నారులు ఆటపాటలతో అందరినీ అలరించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, మూకాభినయం తదితర ఆటలతో చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. ఈ పోటీలను కార్మిక నాయకులు బి.సత్యానందం,ఎన్ఎస్‌ఎస్ వాలంటీర్ లావణ్య, గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు నిర్వహించారు. శిబిరం ముగింపు ఉత్సవంలో విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. అనంతరం బృంద గానాలను, నాట్యాలను బాలలు సాధన చేశారు. చిన్నారులను ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి అభినందించారు.

తెలుగు భాష ఔన్నత్యంపై అవగాహన

సింహాచలం: ఆదివారం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం సింహాచల దేవస్థానం సాంస్కృతిక పాఠశాల ఉపాధ్యాయురాలు వి వేణమ్మ తెలుగు భాష ఔన్నత్యంపై పాటల రూపంలో అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష కమ్మదనాన్ని మాధుర్యాన్ని విద్యార్థులకు విడమర్చి వివరించారు. కార్యక్రమంలో రీడర్స్ ఫోరం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ గ్రంథాలయాధికారి నరసింహంచ ఎల్లమ్మ, ఎ.భానుమూర్తి పాల్గొన్నారు

కోటవురట్ల: గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతులలో భాగంగా చిన్నారులకు నీతి కథలను వివరించామని గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు అన్నారు. గురువారం చిన్నారులతో నీతి కథల పుస్తకాలు చదివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులు దేశభక్తి, దైవభక్తి పుస్తకాలు చదివి వాటిలోని మంచిని గ్రహించాలన్నారు. ఈనెల 10వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గొలుగొండ: స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో గురువారం బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, దేశభక్తి గీతాలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు.

గొలుగొండలో అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయాధికారి

శంకుస్థాపన చేస్తున్న టిడిపి నేతలు

ఎన్‌టిఆర్ విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని మత్స్యకార గ్రామం రాజయ్యపేటలో టిడిపి నేతలు కీర్తిశేషులు ఎన్.టి.రామారావు విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొప్పిశెట్టి బుజ్జి, గింజాల లక్ష్మణరావు, పీక్కి కొర్లయ్య, ప్రగడ వీరబాబు, పిక్కి గంగరాజు, పిక్కి శ్రీనివాసరావు, రాంబాబు, పిక్కి సత్తియ్య, కోటి, కోదండరావు, సిరిపల్లి అప్పలరాజు, రాంబాబు పాల్గొన్నారు.


సతీష్‌ను సత్కరిస్తున్న గ్రామస్తులు

గంగాలమ్మను దర్శించుకున్న సతీష్

ప్రజాశక్తి-కోటవురట్ల: రామచంద్రపాలెం గ్రామంలో గంగాలమ్మ తల్లి పండగ గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు తనయుడు సతీష్ గంగాలమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సతీష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ, ఇటువంటి దైవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయనకు మాజీ సర్పంచ్ నంబరు రాము ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేయాలి
- సిఐ ఇలియాస్ మాహ్మద్

ప్రజాశక్తి -కొత్తకోట: ఉద్యోగులు అంకిత భావంతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ సూచించారు. సర్కిల్ పరిధిలో బదిలీ అయిన ఉద్యోగులను బుధవారం రాత్రి కొత్తకోట పోలీసు స్టేషన్లో ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఎక్కడ పనిచేసినా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో హెచ్‌సిగా పని చేస్తున్న మర్రా అచ్చయ్య నాయుడుతో పాటు బుచ్చెయ్యపేట, రావికమతం పోలీసుస్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది బదిలీ కావడంతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట, రావికమతం, బుచ్చెయ్యపేట ఎస్ఐలు విభీషణరావు, ఉమామహేశ్వరరావు, కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు

సత్కరిస్తున్న సిఐ

నేల బావిలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కొత్తకోట: ప్రమాదవ శాత్తు నేల బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన రావికమతం మండలం దొండపూడి గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. కొత్తకోట ఎస్సై విభూషణరావు తెలిపిన కథనం మేరకు... గ్రామానికి చెందిన కోరుకొండ నాగరాజు (42) తన ఇంటి అవరణలో ఉన్న నేల బావి దగ్గరలో బయట నుంచి వచ్చి కాళ్లు కడుక్కుంటున్నాడు. ప్రమాదవశాత్తు బావిలో జారి పడిపోయాడు. గమనించిన కుమార్తెలు గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు బావి నుండి బయటకు తీయగా అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ఈ విషయంపై మృతుని భార్య నందిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు. పోస్టు మార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి నట్టు ఎస్సై పేర్కొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -నక్కపల్లి:జాతీయ హాకీ క్రీడా పోటీలకు నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారులు ఎంపికైనట్లు హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, ప్రధాన కార్యదర్శి కొల్నాటి తాతాజీ గురువారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 66వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2022-23 సంవత్సరానికి గాను గత ఏడాది డిసెంబర్ 30 నుండి జనవరి 1వరకు నక్కపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో నక్కపల్లి బియస్ హాకీ క్లబ్ క్రీడాకారులు పి.రోహిత్ కే.అనురాధ, బి.అభిషేక్, ఎస్.మణికంఠ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఆడేందుకు అర్హత పొందారన్నారు. ఈ నెల 8 నుండి 12 వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కోచ్ రాంబాబు, కే.నానాజీ, రామచంద్ర రావు, ప్రసాద్, కే.సతీష్, రంజిత్ తదితరులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

మాయాబజార్ సన్నివేశంలో కళాకారులు

ముగిసిన సురభి నాటకాలు

ప్రజాశక్తి-మాడుగుల:మోదకొండమ్మ పండగ సందర్భంగా మాడుగులలో ఏర్పాటు చేసిన సురభి నాటకాలు బుధవారం రాత్రి ముగిసాయి. విజయభారతి నాట్య మండలి (హైదరాబాద్) ఉపేంద్ర వారి సురభి నాటకాలు శుక్రవారం నుండి ప్రారంభం అయ్యాయి. శ్రీ కృష్ణ లీలలు, సతీ సావిత్రి, బాల నాగమ్మ, భక్త ప్రహ్లాద నాటకాలు ప్రదర్శించగా బుధవారం మాయా బజార్ నాటకం ప్రదర్శించారు. నాటకాలు కోటలో ప్రదర్శన ఏర్పాటు చేయగా పెద్ద సంఖ్యలో కుర్చీలు వేశారు. దీంతో నాటకాలు చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. బుధవారం నాటి మాయా బజార్ నాటకం సురభి కళాకారులకు ఆలయ కమిటీ సభ్యులు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సిద్ధాంతి భమిడిపాటి సుబ్రమణ్యశాస్త్రి, కమిటీ సభ్యులు ఇంగేటి దంగేటి సూర్యారావు, పైడినాయుడు నానాజీ, శ్రీను పాల్గొన్నారు.

రంగురాళ్ల తవ్వకాలపై అయ్యన్న ఫిర్యాదు

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండలంలో జరిగిన అక్రమ రంగురాళ్ల తవ్వకాలపై రాష్ట్ర లోకాయక్తకు ఫిర్యాదు చేసినట్లు మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఒక వీడియో ద్వారా పేర్కొన్నారు. మండలంలోని సాలికమల్లవరం గ్రామ సమీపంలో రిజర్వు ఫారెస్టుకు చెంది అటవీ శాఖ ఆధీనంలో ఉన్న సాలికమల్లవరం రంగురాళ్ల క్వారీలో ఏప్రిల్ 21వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జేసిలు, ట్రాక్టర్లు ఉపయోగించి కోట్ల రూపాయల విలువైన రంగురాళ్ల గల మట్టిని తరలించారన్నారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ, పోలీసు అధికారులు 22న పరిశీలించారన్నారు. నర్సీపట్నం డిఎఫ్ఒ రాజారావు క్వారీని సందర్శించి పైపైన మాత్రమే తవ్వకాలు జరిగాయని చెపుతూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, స్ట్రైకింగ్ ఫోర్సు సిబ్బందిలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు.వైసిపికి చెందిన వ్యక్తులతో ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ ఈ తవ్వకాలకు పాల్పడ్డారని అయ్యన్నపాత్రుడు ఆరోపించారు.ఈ సంఘటనకు సంబంధించిన ఆధారాలు సమర్పించాలంటూ లోకాయుక్త తనను ఆదేశించిన మేరకు కర్నూలు కోర్టుకు హాజరై ఆధారాలు సమర్పించానని అయ్యన్న తెలిపారు.

అరకులోయలో ఘనంగా

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ ప్రారంభం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

▶▶ రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన ప్రతినిధులు

▶▶ ఆదివాసీల హక్కులు, చట్టాలపై దాడి చేస్తే ఊరుకోం : నేతల హెచ్చరిక

ప్రజాశక్తి-అరకులోయ/అరకురూరల్:అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకులోయలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభ గురువారం ఘనంగా ప్రారంభమైంది. మహా సభ ప్రారంభానికి ముందు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గిరిజన సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య నగర్ వేదిక వద్ద సున్నం రాజయ్య, గిరిజన సంఘం వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి, గిరిజన రైతు ఉద్యమ నేత శ్రీరామ్మూర్తి చిత్రపటాలకు ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ అఖిల భారత చైర్మన్ డాక్టర్ మిడియం బాబూరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాష్ట్ర మహాసభకు లోతా రామారావు అధ్యక్షత వహించారు. అనంతరం మిడియం బాబూరావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. భాషా వాలంటీర్ల నియామకాలు జరగలేదన్నారు. రాష్ట్రంలో బాషా వాలంటీర్లు 1200 మంది అవసరం ఉండగా, 400 మందిని నియమించారని ఆయన అన్నారు. ఒకే భాష ఒకే మతం ఉండాలన్నది బిజెపి లక్ష్యం అన్నారు. గిరిజన భాషలో విద్యా బోధన చేయడంతో డ్రాప్ అవుట్స్ నివారణ సాధ్య మవుతుందన్నారు. ఆదివాసీలు ప్రాచీన సంస్కృతికి వారసులని, వారిని చెదరగొట్టకూడదని ఆయన అన్నారు. గిరిజన భాషా సంస్కృతిని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంబంధించిన విలువైన చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్లుగా మార్చి పనిగంటలు పెంచిందని విమర్శించారు. 1 /70 చట్టం, పీసా వంటి చట్టాలను పటిష్ట పరచకుండా తీసివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే 2014లో ప్రణాళిక సంఘం రద్దు చేసిందన్నారు. జీవో 3 రద్దు చేయడంతో గిరిజనులు పూర్తిగా ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటిసన్ వేసినప్పటికీ ఏపీ ప్రభుత్వం ఆ ఊసే లేదని ఆయన అన్నారు. వీటన్నిటిని సాధించుకోవడానికి ఐక్య పోరాటం చేపట్టాల్సి ఉందన్నారు.

గిరిజనుల ఉనికిపై దాడి:
మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

ఏజెన్సీ ప్రాంతంలోని వనరులను స్వాధీనం చేసుకోవడానికి గిరిజనుల ఉనికిపై దాడి ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ తెలిపారు. రాష్ట్ర మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, చీమలపై మందు వేసి చెదరగొట్టినట్లు గిరిజన ప్రాంతంలో గిరిజనం మధ్య చిచ్చుపెట్టి ఇక్కడున్న ఖనిజ సంపదలను దోచుకోవడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అప్పట్లో గిరిజనులందరూ ఒక తాటిపైకి వచ్చి ఐక్యంగా పోరాటం చేయడంతో బాక్సైట్ తవ్వకాలకు ప్రభుత్వం వెనక్కు తగ్గిందని ఆయన అన్నారు. ఇప్పుడు గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి చెల్లాచెదురుచేసి ఉన్న ఖనిజ సంపదను దోచుకోవాలని చూస్తుందన్నారు.

జీవో -3ని రద్దు చేయడంతో గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని, 1/ 70 చట్టంపై కూడా దాడి ప్రారంభమైందని ఆయన అన్నారు. ఇప్పుడు అదానీ వంటి వారి కోసమే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని దుయ్యబట్టారు. 2014లో వచ్చిన మోడీ, అమిత్ షా గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి చర్చిలకు వెళ్లే గిరిజనులను శత్రువులుగా చూపిస్తున్నారన్నారు. ఇప్పుడున్నవి భద్రత లేని ఉద్యోగాలని, అప్పట్లో ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేవని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్‌లో 14,000 మందిలో 1000 మంది గిరిజనులు ఉన్నారని ఆయన అన్నారు.

రైల్వే శాఖలో మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని నింపే పరిస్థితి లేదన్నారు. ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తే అందులో 25 వేల మంది గిరిజనులకు ఉద్యోగాలు వస్తాయని, అదే ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఒక ఉద్యోగం కూడా వచ్చే పరిస్థితి ఉండదని అన్నారు. అరకు లోయలో ఉన్న 140 లాడ్జిల్లో కూడా గిరిజనేతరులు బినామీ పేర్లతో నిర్మించుకుని ఉన్నారని, వాటిలో గిరిజనులు కూలీలుగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు.

బలమైన ఉద్యమానికి రూపకల్పన : సురేంద్ర

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడేందుకు బలమైన ఉద్యమం చేయడానికి రూపకల్పన చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు. అరకులోయలో జరుగుతున్న గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలో ఆయన మాట్లాడుతూ, మన్య ప్రాంతంలో లక్షా 50 వేల కుటుంబాలు కాఫీపై ఆధారపడి జీవిస్తున్నాయని, వీరికి అండగా నిలబడాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలబడాలన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌ను అదానీకి ఇస్తున్నారని, వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి బలమైన పోరాట నిర్మాణం అవసరం అన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు అధ్యక్షత వహించిన ఈ మహాసభలో రాష్ట్ర నాయకులు, పి.అప్పలనరస, మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, అధ్యక్షులు ధర్మన్న పడాల్, రాష్ట్ర అధ్యక్ష వర్గం నుంచి తెల్లం రామకృష్ణ, కౌసల్య పాల్గొన్నారు.

సిఎంఆర్ జ్యూయలరీ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం):ఆంధ్రప్రదేశ్‌లోని అతిపెద్ద రిటైల్ మాల్ గ్రూపుగా పేరొందిన సిఎంఆర్ టెక్స్‌టైల్స్ అండ్ జ్యూయలర్స్ సంస్థ గోపాలపట్నంలోని సుకన్య థియేటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఎక్స్‌క్లూజివ్ జ్యూయలరీ షోరూంను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గురువారం ప్రారంభించారు. అనంతరం పెందుర్తి ఎమ్మెల్యే ఎ.అదీప్‌రాజ్ సిల్వర్ విభాగాన్ని, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మొదటి అంతస్తులోని వెడ్డింగ్ జ్యూయలరీ, డైమండ్ జ్యూయలరీ, యాంటిక్ జ్యూయలరీ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎంఆర్ గ్రూప్ ఫౌండర్, చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ గోపాలపట్నంలో అతిపెద్ద బంగారు ఆభరణాల ఎక్స్‌క్లూజివ్ షోరూంను ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ కింద డబుల్ ధమాకా ఆఫర్‌గా గ్రాము బంగారంపై రూ.200 వరకూ క్యాష్ బ్యాక్, ఎంత బంగారం కొనుగోలు చేస్తే అంత వెండి ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి, శైలికి తగ్గట్టుగా ప్రాచీనత నుంచి ఆధునికత వరకూగల అన్ని రకాల ఆభరణాలూ ఇక్కడ అందుబాటులో ఉంచామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గోపాలపట్నం ప్రాంతంలో ఇటువంటి అతిపెద్ద జ్యూయలరీ మాల్‌ను ప్రారంభించడం వల్ల స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.

షోరూం ప్రారంభంలో మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యేలు అదీప్‌రాజ్, గణబాబు, సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ

మున్సిపల్ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు ఏకగ్రీవంగా .జరిగాయి. రెండు సంవత్సరాల క్రితం ఏర్పడిన మున్సిపల్ పాలకవర్గం ముందస్తు ఒప్పందం మేరకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఆదిలక్ష్మి, నరసింహమూర్తి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నర్సీపట్నం ఆర్డిఓ జయరాం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గతంలో ఎమ్మెల్యే గణేష్ ఇచ్చిన హామీ మేరకు పాలకవర్గంను మార్పు చేశారు. వైసిపి కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేయడంతో ఈ మేరకు చైర్ పర్సన్‌గా బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్‌గా కోనేటి రామకృష్ణను ఎన్నుకున్నారు.ఎన్నిక అనంతరం పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే వారిని అభినందించి పురపాలక సంఘానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ, పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, ముఖ్యంగా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరిస్తామన్నారు. కొత్త పాలకవర్గం ఎన్నికకు తెలుగుదేశం, జనసేన పార్టీ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి